కథ

# అమ్మలో మార్పు

మధ్యాహ్నం భోజనం చేసి, పడుకొని ఆంధ్రభూమి తిరగేస్తుంటే, చిన్నగా కునుకు పట్టింది జ్యోతికి. కాలింగ్ బెల్ వినిపించి ఉలిక్కిపడి లేచి ఆవలిస్తూ వెళ్లి వీధి తలుపు తీసింది. ఎదురుగా మావగారి మేనమామ కోడలు రమ, ఆమె కూతురు అనిత నిలబడి ఉన్నారు... పక్కనే సూట్‌కేస్, బేగ్.

''రండి పిన్నిగారూ. మంచి ఎండలో బయలుదేరినట్లున్నారు. బస్‌కి వచ్చారా?'' కుశలప్రశ్నలతో ఆహ్వానించింది జ్యోతి.

''ఔనమ్మా. ఒంటిగంటకు నాన్ స్టాప్ బస్ ఉంది. భోంచేసి అది ఎక్కాం. చాలా ఎండగా ఉంది'' జ్యోతి అందించిన మంచినీళ్ల గ్లాసు అందుకుంటూ అంది రమ.

''కంగ్రాట్యులేషన్స్ అనితా. మంచి కాలేజీలో సీటు కొట్టేశావు'' అభినందిస్తున్న జ్యోతివైపు ఆరాధనగా చూసింది అనిత.

బాపుబొమ్మలా ఉంటుంది జ్యోతి. ఎంత చూసినా ఇంకా చూడాలనిపించే అందం. దానికి తగ్గ చలాకీతనం. ఇద్దరు పిల్లల తల్లిలా లేదు.


''థాంక్స్ అక్కా'' సిగ్గుగా అని ''అత్తయ్య లోపల ఉన్నారా?'' శాంతమ్మ గురించి అడుగుతూ చుట్టూ చూసింది.

''అత్తయ్యగార్కి ఈ టైమ్‌లో కొంచెం సేపు కునుకు తీయడం అలవాటు. ఉండండి లేచారేమో చూస్తాను'' అంటూ అత్తగారి రూమ్ వైపు దారి తీసింది. ''అత్తయ్యా! రమ పిన్నిగారు, అనిత వచ్చారు'' అంది.

తలుపు చప్పుడికి కళ్లు తెరిచి చూసిన శాంతమ్మతో చెప్పి ''రండి పిన్నిగారూ. అత్తయ్య లేచారు'' రమను అత్తగారి గదిలోకి పిలిచింది.

''ఎట్లా ఉన్నారు వదినా?'' వదినగారిని పలకరించింది రమ.

''బాగానే ఉన్నాను రమా. నిన్ననే అమ్మలు దగ్గర నుండి వచ్చాను. అనితకు జె.ఎన్.టి.యు.లో సీట్ రావడం చాలా సంతోషంగా ఉంది'' అనిత వైపు నవ్వుతూ మెచ్చుకోలుగా చూశారు.



''దీనికి కాకినాడలో సీట్ రావడం వల్ల నేనూ, మీ తమ్ముడూ చాలా రిలీఫ్ ఫీలయ్యాం వదినా. మీ తమ్ముడూ మీ దగ్గరుండి చదివారు. దీనికి కూడా మీ దగ్గరుండి చదివే అదృష్టం పట్టింది'' సంతోషంగా ఊపిరి తీసుకోకుండా చెప్పుకుపోతున్న రమ మాటలను నిరాసక్తంగా వింటోంది శాంతమ్మ.

మంచినీళ్లు తాగి ఖాళీగ్లాసు అందిస్తూ ''పిల్లలు స్కూలుకు వెళ్లారా జ్యోతీ'' అడిగారు.

''ఔను పిన్నిగారూ. ఇంకో అరగంటలో వచ్చేస్తారు'' వినయంగా చెప్పింది.

''అత్తయ్యా టీ పెట్టనా?'' అత్తగారిని అడిగింది.

''ఆ పెట్టమ్మా. అనితా నువ్వు టీ తాగుతావా?'' అనితను అడిగింది.

''అనితకు టీ, కాఫీలు అలవాటు లేదొదినా. ప్రొద్దుటే ఒక గ్లాసు పాలు, మధ్యాహ్నం పూట ఫ్రూట్‌జ్యూస్ ఏమన్నా తాగుతుంది. అయినా తిండికి దొంగ వదినా. గుప్పెడు మెతుకులు కూడా తినదు'' రమ కూతురి గురించి చెబుతుంటే వచ్చే నవ్వుని ఆపుకొంటూ 'పాపం. ఏమీ తినకుండానే గాలిపీలుస్తూ ఇంత బొద్దుగా ఉందనుకొంటా. ఇప్పుడేం కావాలో చెప్పకుండా ఈ సోదంతా ఏమిటో' మనసులో అనుకొంది జ్యోతి.

''జ్యోతీ మన ముగ్గురికీ టీ


ప్రభా సుబ్బారావ్

పెట్టి, అనితకు నిమ్మరసం కలిపి ఇవ్వమ్మా. డబ్బాలో కారప్పూస ఉంది చూడు'' శాంతమ్మ కోడలికి పురమాయించింది.

అందుకే అత్తగారు తెగనచ్చుతారు జ్యోతికి. ఏం చెయ్యాలా అని తలబద్దలగొట్టుకునే సమయంలో, తేలిగ్గా పరిష్కారమార్గం చూపిస్తారు.

టీలు పూర్తయ్యేసరికి పిల్లలొచ్చే టైమ్ అయిందని వీధి చివరకు స్కూలు బస్ ఆగే చోటుకు వెళ్లింది జ్యోతి. పిల్లలకు యూనిఫాం మార్చి, స్నానాలు చేయించి, పాలు కలిపి తాగించేసరికి రాత్రివంట టైమ్ అయ్యింది. జ్యోతి కూరలు తరిగి ఇస్తే శాంతమ్మ వంట పూర్తి చేసింది.

ఈ లోపులో రమ కూతురితో చెబుతోంది. ''అనీ, ఈ రూమ్‌లో అత్తయ్య ఒక్కతే పడుకొంటారు. ఎటాచ్‌డ్ బాత్‌రూమ్ ఉంది. ఈ రూమ్‌లో నుండి కదలకుండా చదువుకోవచ్చు. ఎప్పుడన్నా టీవీ చూడాలంటే హాల్లో కూర్చోవచ్చు'' ఇక్కడ కూతురికి ఏ లోటూ ఉండదని రమ ఉద్దేశ్యం.

సతీష్ వచ్చాక అందరూ భోజనాలకు కూర్చున్నారు. ''మావయ్యా ఎట్లా ఉన్నారు అత్తయ్యా'' రమను పలుకరించాడు సతీష్.

''మీ మావయ్యకు ఎప్పుడూ బిజీ కదయ్యా. బాగానే ఉన్నారు. నీకు ఫోన్ చేసి మాట్లాడతాను అన్నారు. మాట్లాడారా?'' రమ భోజనం చేస్తూ అడిగింది.

''ఆ... మధ్యాహ్నం చేశారు. మీరు, అనిత బయలుదేరిన సంగతి చెప్పి, అనితకు ఒక స్కూటీ కొనమని చెప్పారు. కాలేజీకి ఇక్కడ నుండి దూరం కదా.''

ఇంతలో సతీష్ కొడుకు శ్రీబాబు ''నాన్నండీ'' అంటూ చెల్లిమీద కంప్లయింట్ చెయ్యడానికి వచ్చాడు.

''ఏమిటి నాన్నా. ఏమయ్యింది?'' కొడుకుని దగ్గరకు తీసుకొన్నాడు సతీష్.

''చూడండి. చెల్లి నన్ను హోంవర్క్ చేసుకోనివ్వడం లేదు''

''ఏం తల్లీ. తప్పు కదా అన్నను హోంవర్క్ చేసుకోనివ్వు. నువ్విటురా. నీకో బొమ్మ గురించి చెప్పాలి'' అంతే ఛెంగు ఛెంగున గెంతుకుంటూ వచ్చి తండ్రి ఒళ్లో కూర్చుంది నందిత.

''రమా! నువ్వు, సత్యం ఏమీ అనుకోవద్దు. అనితను హాస్టల్‌లో పెట్టెయ్యండి'' శాంతమ్మ కచ్చితంగా చెప్పింది.

తల్లివైపు నిర్ఘాంతపోయి చూశాడు సతీష్. అమ్మేనా ఇంత కుండబద్దలగొట్టినట్లు చెప్పింది. రమ చిన్నబుచ్చుకొన్నట్లుగా మొహం పెట్టుకొని-

''అదేమిటి వదినా. అనితను మీ కడుపులో పెట్టుకొంటారనుకున్నాను. మీరున్నారని చాలా ధీమాగా ఉన్నాం'' ఒక్కసారి గాలి తీసేసినట్లయ్యింది రమ పరిస్థితి.


''నేను ఎప్పుడూ ఒక చోటే ఉండడం లేదు రమా. కొద్ది రోజులు రవి దగ్గరికి వెళ్తాను. కొద్ది రోజులు అమ్మలు దగ్గరకు వెళ్తాను. ఇంక పెద్ద బాబు, చిన్నబాబు ఊర్లోరు కదా. అక్కడ కొద్ది రోజులు ఉంటుంటాను. నేను ఉన్నప్పుడే జ్యోతికి పిల్లలతో పని తెమలక కొట్టుకుంటూ ఉంటుంది. నేను లేనప్పుడు పిల్లలతో చేసుకోవాలంటే ఇంకా కష్టం. ఒకళ్లకు ఒకళ్లు పెరిగితే పనీ పెరుగుతుంది కదా.'' అత్తగారి మాటలకు జ్యోతికి ఒక పక్క ఆనందంగా ఉన్నా, అత్తగారు ఇంత కచ్చితంగా చెబుతారని ఊహించక అయోమయంగా చూసింది. సున్నితంగా మాట్లాడే శాంతమ్మే తెల్సు జ్యోతికి.

అనితకు కాకినాడలో సీట్ వచ్చినప్పటి నుండీ జ్యోతిని మెంటల్‌గా ప్రిపేర్ చేశాడు సతీష్. అమ్మ ఎంత మందిని ఇంట్లో పెట్టుకొని చదివించిందో, వాళ్లని ఎట్లా చూసేదో చెప్పి ''తప్పదు. మనం చూడాలి'' అని చెప్పాడు. భర్త మాటకు ఎదురు చెప్పలేదు కానీ జ్యోతికి 'చెయ్యగలనా'' అని బెంగగానే ఉంది.

చిన్నబుచ్చుకొన్న మొహాలతో బెడ్ రూంలోకి దారితీశారు రమా, అనితలు. పక్కలు సర్ది వచ్చింది జ్యోతి.

వంటగది సర్దుతున్న తల్లి దగ్గరకు వచ్చి, ''అదేంటమ్మా, అట్లా చెప్పేశావు. అత్తయ్య చిన్నబుచ్చుకొంది. సత్యం మావయ్య ఏమనుకొంటారు? శని, ఆది వారాలు ఇంటికే వెళ్లిపోతుంది కదా. రెండు గంటలు ప్రయాణం. మరీ అంత ఖచ్చితంగా చెప్పకుండా ఉండాల్సింది'' సతీష్ తల్లితో అన్నాడు.

''కన్నా. ఈ విషయంలో నువ్వు కలుగజేసుకోవద్దు. సత్యం మావయ్యతో నేను మాట్లాడతాను. అంత్య నిష్ఠూరం కన్నా, ఆది నిష్ఠూరం మేలు. సత్యం మావయ్య కాలేజీలో చేరినప్పుడు, ఇప్పుడు నువ్వన్నట్లే మీ నాన్నగారు కూడా 'పోనీ శాంతీ. వారంలో అయిదు రోజులే కదా. మిగిలిన రెండు రోజులూ ఇంటికి వెళ్లిపోతాడు' అంటూ నచ్చజెప్పారు. ఒక్కోవారం ఒక్కో ఆటంకం వచ్చేది. ఏవో 'మిడ్' ఎగ్జామ్స్ అని, ఇంకా ఏవో పెడుతుండేవారు. అక్కడికి, వెళ్తే



## ఎదురుచూపు

**ఎదురుచూపు ఎంత తీయనైనది? అందుకే అంటారు ఎడబాటులో ఉన్న ఆనందం ఎందులోనూ లేదని. మంచిచిత్రాల్లో నటిస్తే వచ్చు ఆనందం అంతా ఇంతా కాదు. ఇప్పుడు కత్రినాకైఫ్ తాను నటిస్తున్న కొత్త చిత్రం 'అల్లరిపిడుగు'గురించి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. దర్శకుడు జయంత్, హీరో బాలకృష్ణల్ని ఆమె ఆకాశానికెత్తేస్తోంది. 'ఈ సినిమా షూటింగ్ పూర్తయి విడుదలయ్యాక వచ్చే నా ఇమేజ్ గురించి ఆలోచిస్తున్నాను. ఇలా ఎదురుచూస్తూ ఉంటే ఎంతో టెన్షన్‌తో ఉంది' అంటోంది కత్రినాకైఫ్.**

చదువు సాగడం లేదని ఎప్పుడో రెండు నెలలకో, మూడు నెలలకో వెళ్లేవాడు. అది అలా ఉంచితే, నాన్నగారి ఇంకో మేనమామ కూతురికి గరల్స్ పాల్ టెక్నిక్‌లో సీట్ వచ్చింది. నీకు తెలుసు కదా వాణి. 'నో' అని చెప్పడానికి ఛాన్స్‌లేదు. సత్యం ఉన్నందు వల్ల వాణిని కూడా పెట్టుకోవల్సి వచ్చింది. ఇట్లా మీరు పెద్దయ్యేంతవరకూ ఏవో లింకులు ఉంటూనే ఉన్నాయి'' శాంతమ్మ ఆగింది.

''ఔనమ్మా. నాకు అవన్నీ గుర్తున్నాయి. కానీ అప్పుడూ నువ్వు, నాన్నగారు బంధువులందరినీ ఆదరించి, ఇప్పుడు మేము చెయ్యలేమని వదిలేస్తే ఏం బాగుంటుంది? మన కుటుంబానికి బంధువులలో మంచి పేరుంది కదా'' సతీష్‌కి ఇంకేం మాట్లాడాలో అర్థం కాలేదు.

''ఆ మంచి పేరే, మామీద మాకు విసుగొచ్చేటట్లు చేసింది కన్నా. మీ చిన్నతనంలో మేము పడ్డ పాట్లు మీరు పడకూడదు. 'మంది ఎక్కువయితే మజ్జిగ పల్చనవుతుందన్న' సామెతగా ప్రతీ చిన్న విషయానికీ ఆలోచించి, ఆలోచించి అడగు వెయ్యాల్సి వచ్చేది. మనది అటూ ఇటూ నలుగురున్న కుటుంబం. ఏదో ఓ ప్రయాణం తగులుతూ ఉండేది. ఇద్దరం కలసి వెళ్లడానికి ఉండేది కాదు. ఐదుగురునీ అంటే మీరు ముగ్గురు, వాళ్లిద్దరూను. అందర్నీ ఎవరి మీద వదిలి వెళ్తాం? నేను వెళ్లాల్సి వచ్చే సందర్భం అయితే తెల్లవారుజామున లేచి అందరికీ వంటలు చేసి వెళ్లేదాన్ని. ఒక్కోసారి నాన్నగారు ఒక్కరే వెళ్లివచ్చే వారు. కొంతమంది బంధువులతో రాలేదని నిష్ఠూరాలు. సరే ఇవన్నీ ఒక వంతయితే నాన్నగార్కి, నాకూ ప్రైవసీ ఉండేది కాదు'' ఆఖరిమాట చెప్పలేక చెప్పింది శాంతమ్మ.

అమ్మ అర్థోక్తిగా ఆగిపోవడం గమనించిన సతీష్ అనుకొన్నాడు. 'నిజమే. అప్పట్లో ఇవన్నీ ఆలోచించే వయసు లేదు కదా. ఒకటి మాత్రం గుర్తుంది. బాత్‌రూమ్‌కి ఎప్పుడూ క్యూ సిస్టమే. అందరిదీ ఒకటే టైమ్. ఉన్నది ఒకటే బాత్‌రూమ్. అమ్మ ఎక్కువగా సర్దిచెబుతూ ఉండేది'

''కన్నా. ఇప్పుడు నువ్వు అనితను పెట్టుకొంటావు. వచ్చే సంవత్సరం చిన్నాన్నగారబ్బాయి రావచ్చు. ఇట్లా ఏదో లింక్ ఉంటూనే ఉంటుంది. జ్యోతి కూడా చురుగ్గా చేసుకోవడం వల్ల బంధువులందరూ శాంతమ్మకు తగ్గ కోడలు అంటూ పొగుడుతూ ఉంటారు. మా 'చురుకుదనాల' వల్ల మాకు అలసట తప్ప ఏమీ ఉండడం లేదు. ఈ పాట్లన్నీ పడీ, పడీ అలసిపోయాను కన్నా. ఏది ఏమయినా మీమీదకు ఏమీ రానివ్వను. ఆ చెడ్డ పేరేదో నేనే వేసుకొంటాను. నేను పడ్డ కష్టాలు నాతోనే పోనీ'' శాంతమ్మ సతీష్‌కి నచ్చజెప్పింది.

''పోనీలే అత్తయ్యా. పెట్టే, బెడా సర్దుకొని ఎంతో ఆశతో వచ్చారు. కొద్ది రోజులు చూసిన తరువాత హాస్టల్‌లో పెట్టమందాంలే'' అత్తగార్కి నచ్చజెప్పడానికి ప్రయత్నించింది జ్యోతి.

''ఈ అనుభవమూ అయ్యింది నాకు. మా పిన్నత్తగారి మనుమరాలు ఉమెన్స్ కాలేజీలో జాయిన్ అవ్వడానికి వచ్చింది. మా పిన్నత్తగారమ్మాయి ఏమందంటే వదినా ఒక్క ఆరు నెలల పాటు నీ దగ్గర ఉంటుంది. ఈ లోగా రమ్యకి కొత్తదనం పోయి ఫ్రెండ్స్‌తో అలవాటవుతుంది. ఇల్లు వదిలి, నన్ను ఒదిలి ఇదే మొదటిసారి బయటకు రావడం. ఆ దిగులు తీరాక హాస్టల్‌లో పెడ్తాం అన్నారు. సరే అన్నాం. ఫస్టియర్ అయ్యేంత వరకూ పోస్ట్‌పోన్ చేశారు. సెకండియర్‌లో హాస్టల్‌లో పెట్టిన తరువాత వారానికీ, పదిరోజులకూ హాస్టల్ నుండి ఫోన్లు. కడుపులో నొప్పి అని ఒకసారి, జ్వరం అని ఒకసారి. మనం ఉండేది సర్పవరం జంక్షన్ అయితే కాలేజీ జగన్నాథపురం. గార్డియన్‌గా సంతకం చేసినందుకు నాకు రిక్షా ఖర్చులు, సిటీ బస్ ఖర్చులు తప్పేవి కాదు. పైగా మనింట్లో అప్పుడు ఫోన్ లేదు. పక్కింటికి ఫోన్లు. ఇదో రకం ఇబ్బంది. రమ్యతో చాలా ఇబ్బందయ్యేది. తను ఫోను చేసినప్పుడు పిల్లలకు పరీక్షలనుకో. వెళ్లి తీసుకురావడానికి రెండు గంటల టైమ్ వేస్టయ్యేది. ఇవన్నీ పడడం కన్నా ఇంట్లోనే ఉంచేసుకుందాం అనిపించింది. అందుచేత కొద్ది రోజులు ఉంచుకొని చూద్దాం అని మాత్రం అస్సలు అనవద్దు. జ్యోతమ్మా ఈ విషయంలో నాకు నచ్చజెప్పాలని ప్రయత్నించవద్దు. ఆ చెడ్డ మాటేదో నేనే వేసుకొంటాను. సరేనా!

ఇంకో విషయం జ్యోతీ. మన పిల్లలకి ఇష్టమైనవి మనం చేసుకోవడానికి ఉండదు. పైన ఉన్న పిల్లలు నేను అది తినను, ఇది తాగను అంటే రకరకాలు చెయ్యడానికి సమయం సరిపోక మన పిల్లలకు సర్ది చెప్పి, వాళ్లకు కావల్సినవే చేసి పెడ్తాం. వద్దు తల్లీ.. ఈ మంచితనాలతో మొహం మొత్తేసింది. మీ ఇద్దరూ ఎవరేమనుకొంటారో అని భయపడి కష్టాలు కొని తెచ్చుకోవద్దు'' శాంతమ్మ ఊపిరి పీల్చుకుంది. సతీష్, జ్యోతి మొహామొహాలు చూసుకున్నారు.

బెడ్‌రూమ్‌లోకి వెళ్లాక ''నన్నొకసారి గిల్లు'' జ్యోతి ముందుకు చెయ్యి చాచాడు సతీష్. ''అసలు అమ్మేనా ఇట్లా మాట్లాడుతోంది. నాకు నమ్మబుద్ధి కావడం లేదు'' అన్నాడు.


''అత్తయ్యగారు అనుభవంతో చెప్పే మాటలండి. ఈమధ్య అత్తయ్యగార్కి ఎవరు వచ్చి ఉంటున్నా పెద్దగా ఇష్టం ఉండటం లేదు. వీలయినంత వరకూ పిల్లలతో ఆడుకోవాలని ప్రయత్నిస్తారు. ఆ సమయంలో ఎవరు వచ్చినా ముక్తసరిగా మాట్లాడుతున్నారు. మొన్న చిన్నత్తయ్యగారు వచ్చినప్పుడు, సొంత చెల్లెలని కూడా చూడకుండా ముక్తసరిగా మాట్లాడి పిల్లలతో కాలక్షేపం చేశారు. 'గుమ్మంలోకి వస్తే చాలు, కష్టసుఖాలు అడిగి తెలుసుకునే అక్క ఇంత ముభావంగా ఎందుకుంది?' అని నన్నడిగారు చిన్నత్తయ్య'' భర్తకు అత్తగారిలో మార్పు వివరించింది జ్యోతి.

''అమ్మ ఇట్లా ప్రవర్తించడానికి కారణం ఏమయి ఉంటుంది?'' సతీష్‌కి అంతా అయోమయంగా ఉంది.

''మీరు ఈ విషయంలో తల బద్దలుగొట్టు

## మారిన లుక్!

**తారలు ఎప్పుడూ ఒకేలా ఉండాలనుకోరు. ఎప్పటికప్పుడు కొత్తదనంతో ముందుకి దూసుకుపోవాలనుకుంటారు. ఇప్పుడు నేపాలీ భామ మనీషా కొయిరాలా అలాగే అనుకుంటోంది. 'ఇండస్ట్రీలో కొత్తదనం కావాలి. అందుకే నేను స్మార్ట్‌గా తయారవ్వడానికి ప్రాధాన్యత ఇస్తున్నాను. జిమ్‌కి వెళ్లి నా ఫిజిక్‌ని మార్చుకుంటున్నాను. నాజూగ్గా ఉంటే యాక్టివ్‌గా కూడా ఉండొచ్చు. ఆఫర్ల సంగతి పక్కన పెడితే అందంగా ఉండడం వల్ల ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుంది' అంటోంది మనీషా.**



కోవడం అనవసరం. అత్తయ్యగారు ఇంట్లో పై మనుషులు ఉండడం వల్ల ఏం కోల్పోయారో చాలా స్పష్టంగా చెప్పారు. ఆవిడ పడ్డ కష్టాలు మనం పడకూడదని. ఆవిడ తాపత్రయం. ఈ విధంగా ఆవిడ ఆలోచించడం మన అదృష్టమనే అనుకోవాలి'' జ్యోతి మనసు అత్తగారి పట్ల కృతజ్ఞతతో నిండిపోయింది.

''నిజమే తమ చిన్నప్పుడు ఎన్ని రకాల ఎడ్జస్ట్‌మెంట్లు? తను, చెల్లి ఏదయినా అడిగితే చాలా శాంతంగా సమర్ధించి చెప్పేది అమ్మ. ఆ సర్దిచెప్పడం వెనకాల ఇంత ఆవేదన దాగుందని అప్పుడు అర్ధమయ్యేది కాదు మా పసి మనసులకు. పాపం నాన్నగారు కూడా అంతే. ఆఫీసు నుండి అలసిపోయి వచ్చినా సరే శాంతీ, పిల్లలతో చెయ్యడం కష్టమవుతుంది కదూ అని ఒక్కోసారి అనేవారు. ఒక్కోసారి అమ్మమీద విసుక్కొనేవారు.''

''అంతా నీ వల్లే. అందరితోనూ నవ్వుతూ మాట్లాడడం, వాళ్ల ఇష్టాఇష్టాలను గుర్తుపెట్టుకొని అమర్చిపెట్టడం, శాంతంగా ఉండడం వల్ల అందరూ మనింటికి వస్తున్నారు. ఒక్కళ్లన్నా గీత ఇంటికి వెళ్తున్నారా? ఎప్పుడు చూడు ఉసూరుమంటూ ఉంటుంది గీత'' అని విసుక్కొంటే- 'అంటే గీతలా ఉండనా నేను కూడా' అమ్మ కవ్వించేది. గీత మా చిన్నమ్మ. నీకు తెలుసుగా. ఎవరొచ్చినా వాళ్లింటికి వెళ్లడానికి భయపడిపోతారు'' సతీష్ జ్యోతికి వివరంగా చెప్పాడు. వీలు కుదిరినప్పుడల్లా ఏదో ఒకటి చెబుతూ ఉంటాడు.

తెల్లారి లేచిన వెంటనే శాంతమ్మ మొదట చేసిన పని సత్యంకు ఫోను చేయడం. సతీష్ హాల్లో కూర్చుని పిల్లలతో ఆడుతూ పేపర్ తిరగేస్తున్నాడు. జ్యోతి వంటగదిలో టిఫిన్ చేసే ప్రయత్నంలో ఉంది. రాత్రి శాంతమ్మ మాట్లాడిన తీరును జీర్ణించుకోలేనట్లు స్థబ్దుగా కూర్చుంది రమ. అనిత స్నానం చెయ్యడానికి వెళ్లింది.

''హలో సత్యం. నేను శాంతక్కను. ఆఫీసులో బిజీ అట కదా. రమ చెప్పింది. సత్యం నీతో ఓ ముఖ్యమైన విషయం చెప్పడానికి ఫోను చేశాను. నువ్వు అర్ధం చేసుకొంటావని తెలుసులే. అదేనయ్యా... నీ కూతరు అనిత సంగతి. నీ కూతురికి నువ్వు చదివిన కాలేజీలోనే సీటు రావడం చాలా సంతోషం. ఇంక పోతే అనితను మా ఇంట్లో ఉంచడం కుదరదయ్యా జ్యోతికి పిల్లలతో కష్టమవుతుందని. శాంతక్కేమిటి ఇట్లా మాట్లాడుతుందని ఆశ్చర్యపోతున్నావు కదూ. తప్పు లేదయ్యా. నేను పడ్డ అవస్థలు నా కోడలు పడకూడదు. నీకు తెలుసుండి నేనెప్పుడన్నా రెస్టుగా ఉన్నానా? మానసికంగానూ, శారీరకంగానూ చాలా అలసిపోయి, ఆలోచించి తీసుకున్న నిర్ణయం ఇది. వినడానికి మీకు కష్టంగానే ఉండొచ్చు. అనితను ఈ రోజు కాలేజీకి పంపించిన తరువాత ఇక్కడ హాస్టల్స్, పేయింగ్ గెస్ట్ ఎకామిడేషన్స్ ఎక్కడ మంచిగా ఉన్నాయో తెలుసుకొని, మేం దగ్గరుండి జాయిన్ చేస్తాం. సరేనా. రమతో మాట్లాడతావా? ఉండు పిలుస్తాను'' ఫోను పక్కన పెట్టి రమను పిలిచింది. రమ ఈ సంభాషణ అంతా వింటూనే ఉంది.

రమతో ఏం మాట్లాడారో మరి తరువాత నవ్వుతూ బాగానే ఉంది. సతీష్ అమ్మ మాట్లాడే విధానం అంతా వింటూనే ఉన్నాడు. అమ్మలో వచ్చిన ఈ మార్పును చెల్లితోనూ, రవితోనూ షేర్ చేసుకోవాలనిపించింది. రవికి ఎస్.ఎమ్.ఎస్. ఇచ్చి ఫోను చెయ్యమని, చెల్లికి ఫోను చేశాడు. రవి అమెరికాలో ఉంటాడు. చెల్లికి ఫోనులో అనిత విషయమంతా వివరంగా చెప్పాడు.

''ఎవరన్నా ఇంటికి వస్తే మనం సరిగా పలకరించకపోతే చివాట్లు పెట్టే అమ్మ, ఎవరొచ్చినా మనకు తోచిన మర్యాదలు చేయాలని నీతులు బోధించే అమ్మలో ఈ మార్పు నాకు అస్సలు అంతుపట్టడం లేదే''

''ఇక్కడకు వచ్చినప్పుడు కూడా అంతే సతీషూ. అమ్మ వచ్చిందని తెలిసిన వెంటనే ఇక్కడున్న మన చుట్టాలందరూ వస్తారు కదా. కానీ ఈసారి అమ్మ వాళ్లతో ఫోన్‌లో మాట్లాడేటప్పుడు ఎవరినీ 'రండి' అని ఆహ్వానించలేదు. పైపెచ్చు వస్తామని ఫోనుచేసిన వాళ్లకు ఏదో ఓ సాకు చెబుతుండేది. మేం బయటకు వెళ్తున్నామనో, ఊరు వెళ్లిపోతున్నాననో చెప్పేది. ఒకసారి అడిగాను కూడా. ఏమిటమ్మా అట్లా చెప్పేస్తున్నావు? అని. 'ఏం లేదు తల్లీ, నాకు ఏదో ఒకటి రాసుకోవడం అలవాటు కదా. ఎవరన్నా ఉంటే రాయడం అవ్వడం లేదు. సగం సగం రాసినవన్నీ ఉండిపోయాయి. అవి పూర్తిచెయ్యాలి. వీళ్లందరితోనూ కాలక్షేపం చేస్తుంటే నా రచనా వ్యాసంగం మూలపడిపోతుంది' అంటూ చెప్పుకొచ్చింది. ఏదో టైంపాస్ కోసం రాస్తున్నాను అనే అమ్మేనా ఇట్లా మాట్లాడిందని నేనూ ఆశ్చర్యపోయాను. ఉండు సతీషూ. కాల్ వెయిట్ వస్తుంది, రవి కాల్ అయితే కాన్ఫరెన్స్ కలుపుకుందాం'' సతీష్‌ని లైన్‌లో ఉంచి, కాల్ వెయిట్ చూసింది. రవి చేశాడు. అమ్మలుకి అన్నలిద్దరినీ అన్నా అని పిలవడం అలవాటు లేదు. పేర్లు పెట్టే పిల్చుకొంటారు. రవి, సతీష్ మాత్రం చక్కగా 'చెల్లీ' అని పిలుస్తారు.

ముగ్గురూ కాన్ఫరెన్స్ కాల్ మాట్లాడుకున్నారు. రవికి మళ్లీ వివరంగా అమ్మలో మార్పు గురించి చెప్పాడు సతీష్. మధ్యమధ్యలో అమ్మలు కూడా మాట్లాడింది.

''అదేమిటి? అమ్మ అంత స్ట్రాంగ్‌గా మాట్లాడిందా? నమ్మలేకపోతున్నాను. అమ్మ ఇక్కడికి వచ్చినప్పుడు కూడా అందరినీ కలుపుకుంటూ మాట్లాడి, ఇంటికి ఆహ్వానిస్తూ ఉండేది. ఇంతలో ఈ మార్పేమిటి? లేదు అమ్మ ఇట్లా మాట్లాడటానికి ఏదో బలమైన కారణం ఉండి ఉంటుంది'' చెల్లి, తమ్ముడు మాట్లాడినది విన్న తరువాత అన్నాడు రవి.

''నువ్వటువంటిదేమీ పెట్టుకోకు రవీ. వేరే బలమైన కారణం ఏమీ లేదు. కేవలం మనం కష్టపడకూడదన్న ఉద్దేశ్యంతోనే అమ్మ ఇటువంటి నిర్ణయం తీసుకుంది. జ్యోతి కూడా అదే అంటుంది''

ప్రతీ విషయాన్ని భూతద్దంలో చూసి బాధపడిపోయే సున్నితమైన మనస్తత్వం గల రవికి సర్ది చెప్పాడు సతీష్.

''నిజమే రవీ. అమ్మ ఎప్పుడూ మన గురించే ఆలోచిస్తుంది కదా. తను పడ్డ ఇబ్బందులు మనం ఎదుర్కోకూడదనే ఇటువంటి నిర్ణయం తీసుకొని ఉంటుంది. తరువాత ముందు ముందు మనల్ని ఎవరూ చెడ్డ అనుకోకూడదని మొహమాటాల్ని కట్ చేస్తుంది. ఇది కూడా మన మీద అమ్మకున్న పిచ్చి ప్రేమలో ఒక భాగం''

చెల్లి మాటలు విన్న రవి, సతీష్- 'నిజమే అమ్మది పిచ్చి ప్రేమ' అనుకున్నారు.

☆

## స్వరావళి-3 (సరిగమపదని తేళి)

## పూరణం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| కే | గ | స | ప | ని | రి | ళి | ద | మ |
| ని | ద | ప | స | ళి | మ | కే | రి | గ |
| రి | ళి | మ | గ | కే | ద | ప | ని | స |
| మ | ప | ళి | ద | గ | ని | రి | స | కే |
| స | కే | రి | ళి | మ | ప | ని | గ | ద |
| గ | ని | ద | రి | స | కే | మ | ళి | ప |
| ళి | రి | గ | మ | ప | స | ద | కే | ని |
| ప | స | కే | ని | ద | ళి | గ | మ | రి |
| ద | మ | ని | కే | రి | గ | స | ప | ళి |